భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీలు అధికార పరిధి

సివిల్ అప్పీలు నెంబరు .1410/2008

కె.వెంకటేశ్వర్లు ... అప్పీలుదారుడు.

వర్సెస్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు ఇతరులు ... ప్రతివాదులు.

ఉత్తర్వు

1. తేదీ.24-07-1985 లో రైతుల సహకార సంఘము (ఈ కోర్టు నందు మూడవ ప్రతివాది) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ప్రస్తుతము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) (ఇక నుండి ప్రతివాది బ్యాంకుగా పిలువబడును) నుండి రూ.5 ,20,440ల ఋణము తీసుకొనినారు. ఋణము మొత్తము చెల్లించక పోవుట వలన , తనఖా లో పెట్టబడిన (16.04 ఎకరాల విస్తీర్ణము కలిగిన) భూమిని , ఋణ మొత్తము రూ.13,25,786/-ల(ఖర్చులు మరియు వడ్డీ మొదలగునవి) యొక్క పూర్తి మరియు తుది పరిష్కారముగా ప్రతివాది బ్యాంకుకు అప్పగించవల్సినదిగా తేదీ.22-03-1991 లో రైతు సహకార సంఘము తీర్మానము జారీ చేసినది.

2. రైతు సహకార సంఘము , ప్రతివాది బ్యాంకునకు స్వాధీనము చేసిన భూమిని , అనేక మార్లు వేలం పాట పెట్టుట జరిగినది. ఏది ఏమైనప్పటికీ,వేలం పాట సఫలము కాలేదు. చివరకు, అప్పీలుదారుని యొక్క వేలం పాట మొత్తము రూ.5 ,10,000/- లు, అన్నిటికన్నా ఎక్కువగా ఉండుట వలన , తేదీ.11-11-1992లో ఆమోదించబడినది. మొదటిసారి , అనగా వేలం పాట తొలి రోజునే అప్పీలుదారుడు రూ.80,000/-డిపాజిట్ చేసినాడు. మరియు ఆ తరువాత తేదీ.05-12-1992న అప్పీలుదారుడు

ఇంకనూరూ.1,00,000 లు డిపాజిట్ చేసినాడు. అప్పీలుదారుడు డిపాజిట్ చేసిన మొత్తము , అమ్మకము ధరలో 25% గా ఉన్నది. మిగిలిన అమ్మకపు విలువను , అప్పీలుదారుడు 15 రోజుల లోపున డిపాజిట్టు చేయవలయుననుటలో ఎట్టి వివాదాంశము కాదు.

3. నల్గొండ జిల్లా సహకార అధికారిచే నిర్వహింపబడు కార్యనిర్వహణ క్రమములో, తేది. 11-11-1992 లో జరిపిన వేలం పాటలో , అప్పీలుదారుని యొక్క ఏ వేలం పాట ఆమోదించబడినదో , దానిని (తేదీ.23-08-1994) రద్దు పర్చినది. పైన చెప్పబడిన స్థితి, ఇప్పుడు తుది నిర్ణయదశను చేరినది.

4. అప్పీలుదారుడు చేసియున్న డిపాజిట్టును జప్తు చేయవల్సిన అవసరమున్నది , ఎందుకనగా , ఆయన మొత్తము వేలంపాట ధరను , 15 రోజులలో డిపాజిట్ చేయలేదని , తేదీ.15-11-1999లో , సహకార ట్రిబ్యూనల్ నిర్ణయించినది. ఈ కోర్టు సమక్షములో నిర్ణయమునకు వచ్చిన ఏకైక ప్రశ్న , తేదీ.11-11-1992 లో నిర్వహించబడిన వేలంపాట ప్రొసీడింగులు వాటంతట అవే రద్దు చేయబడినప్పుడు, ఆయన చేసియున్న డిపాజిట్ తిరిగి పొందుటకు అర్హుడేనా.

5. అప్పీలుదారు తరపున మా ముందుకు తేబడిన క్లెయిమ్ యొక్క న్యాయ న్యాయములు పరిశీలించవలసిన అవసరము లేదు. ఎందుకనగా , ప్రతివాది బ్యాంకు తరపున తీసుకొన్న స్పష్టమైన వైఖరి అనగా, తేదీ. 11-11-1992 నాటి వేల ం పాట ప్రొసీడింగులు రద్దు పరచబడి , ప్రతివాది బ్యాంకు సంబంధిత భూమినిరూ.36 ,00,000/-లకు (తేదీ.05-12-2005నాడు) తిరిగి వేలం పాట వేసినందున ,అప్పీలుదారుడు తాను డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి పొందుటకు అర్హుడే.

6. పైన పేర్కొన్న వాటిపై అప్పీలుదారుడు లేవనెత్తిన వివాదములోని విశిష్టతల లోకి పోకుండా అప్పీలుదారునికి జప్తు చేయబడిన డబ్బు(తేదీ.15-11-1999) , సహకార ట్రిబ్యూనల్ ఆదేశము ప్రకారము) తిరిగి చెల్లించవల్సినదిగా, ప్రతివాది బ్యాంకును ఆదేశించడమైనది.

7 పై పేర్కొన్న అంశముల ననుసరించి పరిష్కరించబడినది.

... ప్రధాన న్యాయమూర్తి
(జగదీష్ సింగ్ ఖేహార్)

... న్యాయమూర్తి
(డా.డి.వై.చంద్రచూడ్)

... న్యాయమూర్తి
(సంజయ్ కిషన్ కౌల్)

న్యూ ఢిల్లీ;
ఏప్రిల్,27,2017.

**గమనిక** : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం / చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు . అనువదించినస్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.